http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాలు నిప్పు కణిక

శనివారం 08 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# మోదీ జీ.. ఇదెక్కడి న్యాయం?

- ఉచిత పథకాలపై దేశ వ్యాప్త చర్చ జరగాలి
- మిగిలిన 5000 కోట్ల రూపాయలలోనే అభివృద్ధి, సంక్షేమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- మౌలిక వసతుల ప్రాజెక్టులపై కనీసం 500 కోట్ల రూపాయలు కూడా మేము ఖర్చు పెట్టలేకపోతున్నాం.
- 1971 నాటి జనాభా లెక్కల ఆధారంగా డీ లిమిటేషన్ జరగాలి



ఢిల్లీ

ఉచిత పథకాలకు సంబంధించి దేశ వ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఇండియా టుడే కాంక్లేవ్ లో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఉచిత పథకాలపై దేశ వ్యాప్త చర్చ జరగాలన్నారు. ఇక పెట్టుబడులన్నీ ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ రాష్ట్రానికి తరలించుకుపోతున్నారన్న సీఎం రేవంత్.. ఇదెక్కడి న్యాయం? అని ప్రశ్నించారు. 'నెలకు 18 వేల కోట్ల రూపాయల ఆదాయం తెలంగాణకు వస్తే...అందులో 13 వేల కోట్ల రూపాయలు జీతాలు అప్పుల చెల్లింపులకే పోతుంది. మిగిలిన 5000 కోట్ల రూపాయలలోనే అభివృద్ధి, సంక్షేమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మౌలిక వసతుల ప్రాజెక్టులపై కనీసం 500 కోట్ల రూపాయలు కూడా మేము ఖర్చు పెట్టలేకపోతున్నాం. 1971 నాటి జనాభా లెక్కల ఆధారంగా డీ లిమిటేషన్ జరగాలి. డిలిమిటేషన్ పై చర్చ జరిపేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. హిందీని బలవంతంగా రుద్దడాన్ని మేము వ్యతిరేకిస్తాం. హైదరాబాదులో ఒలింపిక్ క్రీడలు నిర్వహించడానికి అవసరమైన మౌలిక వసతులున్నాయి' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.



## అర్హులైన వారికి రేషన్ కార్డులు

- ఇందిరమ్మ ఇళ్లపై అదిరిపోయే అప్డేట్..
- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యింది
- ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుంది

ఖమ్మం

అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఇవాళ(శుక్రవారం) మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని - మిగతా3లో

## డీలిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు




- ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ
- డీలిమిటేషన్ అంశంపై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి
- ఇప్పటికే బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్
- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని ఆయా రాష్ట్రాలకు పిలుపు
- ఈ నెల 22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం
- వైసీపీ, బీఆర్ఎస్‌లకు కూడా ఆహ్వానం



## ఒడిశా అసెంబ్లీలో రచ్చ

- బీజు పట్నాయక్‌కు అగౌరవంపై బీజేడీ ఆగ్రహం
- బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- బీజు పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన
- అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపణ




## భారీగా ఐపీఎస్‌ల బదిలీ

- తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌లు బదిలీ
- బదిలీ అయినవారిలో అడిషనల్ డీజీ, ఐజీపీ, డీఐజీలు
- 14 మంది ఎస్పీలకు స్థానచలనం
- ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు స్థానచలనం

హైదరాబాద్

తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. బదిలీ అయిన అధికారుల్లో అడిషనల్ డీజీతో పాటు ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు. మిగిలిన 14 మంది ఎస్పీలకు స్థాన చలనం కలిగింది. ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూ శర్మ కరీంనగర్ సీపీగా గౌస్ అలం ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్ సూర్యాపేట ఎస్పీగా కె.నరసింహా హైదరాబాద్ - మిగతా3లో

## కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీలు ఎవరు?

- స్థానాలు 'నాలుగు' రేసులో 16 మంది
- ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎవరు అనే దానిపై కాంగ్రెస్ పార్టీ నేతలలో సస్పెన్స్
- రేపు ఢిల్లీకి కాంగ్రెస్ పెద్దలు
- పార్టీలో కీలక పదవులు కూడా ఖరారు చేసే అవకాశం
- అన్ని పదవులు భర్తీ చేసి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయం



హైదరాబాద్

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ఆదివారం(మార్చి 9న) తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పెద్దలతో తెలంగాణ కాంగ్రెస్ నేతల భేటీ కానున్నారు. తెలంగాణలో ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎవరు అనే సస్పెన్స్ కాంగ్రెస్ పార్టీ నేతలు నెలకొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్.. ఆదివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. అదే రోజున ఏఐసీసీ పెద్దలతో తెలంగాణ కాంగ్రెస్ నేతల భేటీ కానున్నారు. ఇక, తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను అధిష్ఠానం ఖరారు చేయనుంది. కాంగ్రెస్ నేతల భేటీ సందర్భంగానే మంత్రి వర్గ విస్తరణ, పార్టీలో కీలక పదవులు కూడా ఖరారు చేసే అవకాశం ఉంది. - మిగతా3లో

## రేవంత్ మాస్టర్ ప్లాన్

- కేంద్రమంత్రులకు భట్టి ఫోన్
- కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం
- ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు.
- అలాగేకేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది



హైదరాబాద్

ప్రజాభవన్‌లో రేపు (శనివారం) ఆల్ పార్టీ ఎంపీల సమావేశం జరుగనుంది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు. అలాగేకేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. ఆల్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిన్న(గురువారం) జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఆల్ పార్టీ సమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి - మిగతా3లో

# ఒడిశా అసెంబ్లీలో రచ్చ..

**భువనేశ్వర్:** ఒడిశాలో రెండో దశ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గందరగోళంతో ప్రారంభమయ్యాయి. మాజీ సీఎం బీజు పట్నాయక్ పట్ల అగౌరవం, మహిళల భద్రత అంశాలపై ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. బీజేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పీకర్ వెల్‌లోకి దూసుకొచ్చేందుకు ప్రయత్నించారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 1993 నుంచి మార్చి 5న మాజీ సీఎం బీజు పట్నాయక్ జయంతిని పంచాయతీ రాజ్ దివస్‌గా ఒడిశాలో నిర్వహిస్తున్నారు. ఆ రోజును అధికారిక సెలవుగా పాటించేవారు. కాగా, సీఎం మోహన్ చరణ్ మాఝీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దీనిని మార్చింది. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఏప్రిల్ 24న పంచాయతీ రాజ్ దివస్ నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే మార్చి 5న సెలవును కూడా రద్దు చేసింది. ఈ మేరకు ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది. ఈ నేపథ్యంలో బీజు పట్నాయక్‌ను అగౌరపర్చడంపై బీజేడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆ పార్టీ ఎమ్మెల్యేలు సభలో డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శించి నిరసన చేపట్టారు. మరోవైపు బీజేడీ ఎమ్మెల్యే అధిరాజ్ పాణిగ్రాహి, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే తారాప్రసాద్ బహినిపతి స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. మైక్ లాక్కొనేందుకు ప్రయత్నించారు. దీంతో సభలో గందరగోళం చెలరేగడంతో రెండుసార్లు వాయిదా పడింది. అనంతరం బీజు పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు.



అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద వారు నిరసన చేపట్టారు.

# డీలిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు

**న్యూఢిల్లీ :** లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది.

వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనుంది. అలాంటి వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఏంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు.

లోక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య



గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విధితమే.

డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా... ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

ఇంకోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

# ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు నిలిపివేతకు సుప్రీంకోర్టు 'నో'

**న్యూఢిల్లీ:** దేశంలోనే అది పెద్ద మురికివాడల పునరావాస కార్యక్రమంగా చేపడుతున్న ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు నిర్మాణంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు శుక్రవారంనాడు నిరాకరించింది. అదానీ గ్రూప్‌నకు అనుకూలంగా ముంబై హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని తోసిపుచ్చడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పునరావృద్ధి ప్రాజెక్టు నిర్మాణంపై స్టే ఇవ్వాలని యూఏఈకి చెందిన సీలింక్ టెక్నాలజీస్ కార్పొరేషన్ ఈ పిటిషన్ వేసింది. తాము గతంలో వేసిన బిడ్‌ను తోసిపుచ్చి అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు ధారావా ప్రాజెక్టు ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ సవాలు చేసింది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ప్రాజెక్టులో రైల్వే లైన్‌కు చేర్చి డవలప్ చేయాలని ముంబై హైకోర్టు ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్ధించింది. కొన్ని రైల్వే క్వార్టర్స్ కూల్చివేతతో సహా ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఇప్పటికే మొదలయ్యాయని పేర్కొంటూ స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వం, అదానీ ప్రాపర్టీస్ వివరణ కోరుతూ నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ మే 25వ తేదీకి వాయిదా వేసింది. ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.7,200 కోట్లకు బిడ్ వేసిన సీలింగ్ టెక్నాలజీస్ మరో 20 పర్సంట్ పెంచేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు సుప్రీంకోర్టుకు విచారణ సందర్భంగా వివరించింది. దీంతో రివైస్ట్ బిడ్‌తో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలని ధర్మాసనం సీలింగ్ టెక్నాలజీస్‌ను



ఆదేశించింది. ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం సీలింగ్ టెక్నాలజీస్ 2019లో బిడ్ వేసింది. దానిని మహారాష్ట్ర ప్రభుత్వం కేనిల్స్ చేసి, 2022లో ఫ్రెష్ టెండర్ జారీ చేసింది. అంతిమంగా అదానీ గ్రూప్‌కు ప్రాజెక్టు అప్పగించింది. ఈ నిర్ణయాన్ని ముంబై హైకోర్టు 2024లో సమర్ధించింది. దీనిపై సీలింక్ టెక్నాలజీస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కాగా, సీలింక్ బిడ్‌ను తోసిపుచ్చి ఫ్రెష్ టెండర్ జారీ చేయడం, అదానీ గ్రూప్‌కు ప్రాజెక్టు అప్పగించడాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సమర్ధించుకుంది. 2019-2022 మధ్య ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని, కోవిడ్ మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కరెన్సీ ఆటుపోట్లు, వడ్డీరేట్లు పెరగడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయని చెబుతోంది.

## ఆ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు..!

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్థం ఆయన పేరును ఓ యూనివర్సిటీకి పెట్టారు. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీ కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని ఆ రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ విషయాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా అసెంబ్లీలో శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2024 డిసెంబర్ 26న తుది శ్వాస విడిచారు. ఆయన మరణం తర్వాత దేశంలో ఒక యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడం ఇదే తొలిసారి. బెంగళూరు సెంట్రల్ యూనివర్సిటీని 2017లో స్థాపించారు. 2024లో తన 92వ ఏట కన్ను మూసిన మన్మోహన్ సింగ్‌ను ఆధునిక ఆర్థిక సంస్కరణల రూపకర్తగా కీర్తిని సంపాదించారు. భారతదేశానికి ఆయన 13వ ప్రధానిగా పనిచేశారు. ఆయన 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా కొనసాగారు.



## ఆర్టీసీ బస్సు-లారీ ఢీ.. ఐదుగురు మృతి



**తిరుత్తణి:** తమిళనాడులోని తిరుత్తణి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందారు. 8 మంది పరిస్థితి విషమంగా ఉంది. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేనేమీ ఆ మాజీ సీఎం మాదిరి కాను మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండేల మధ్య




'వర్గపోరు'కు దాదాపు ఫుల్ స్టాప్ పడినట్లే కనబడుతోంది. ఇటీవల ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ.. తనను తేలిగ్గా తీసుకోవద్దని, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చిన విషయాన్ని మర్చిపోవద్దనే విషయాన్ని మరిచిపోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు. ఈ విషయం ఎవరికి అర్థం కావాలో వారికి అర్థమైతే బాగుంటుందనే కూడా ఏక్ నాథ్ షిండ్ చెప్పుకొచ్చారు. తాను సీఎం ఉండగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఫడ్నవీస్ ఆపేసారనే ఆరోపణల నేపథ్యంలో ఏక్ నాథ్ షిండే కాస్త ఘాటుగా స్పందించారు. అయితే దీనికి ఫడ్నవీస్ ఇంచుమించు తెరదించినట్లే కనబుడుతున్నారు. తనకెందుకు వచ్చిన గొడవో ఏమిటో అనుకున్నారో కానీ శంకుస్థాపనుల, ఆరంభించిన ఏ ప్రాజెక్టును ఆపడం లేదన్నారు ఫడ్నవీస్. గవర్నర్ కు ధన్యవాదాలు తీర్మానంలో భాగంగా మహారాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడిన ఫడ్నవీస్.. ' నేనేమీ మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రేను కాను. తలపెట్టిన ప్రాజెక్టులను ఆపిన ఘనత ఉద్ధవ్ ది. నేను అటువంటి సీఎం ను కాను అన్ని ప్రాజెక్టులు పట్టాలెక్కుతాయి. ఇందులో ఎటువంటి సందేహం లేదు. షిండే హయాంలో ఉండగా కొన్ని ప్రాజెక్టులు చేపట్టాం. అది మేమంతా(షిండే, అజిత్ పవార్) కలిసి తీసుకున్న నిర్ణయం. ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మా అందరిపైనా ఉంది' అంటూ పేర్కొన్నారు.

**మాపై ప్రజలు పెద్ద బాధ్యత ఉంచారు**

గతేడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ మహాయుతి కూటమికి భారీ సీట్లు ఇచ్చి అధికారాన్ని ఇచ్చారన్నారు. అందుచేతు ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళతామని, భవిష్యత్ తరాలకు మంచి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు ఫడ్నవీస్.

## రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసులో వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు అరెస్టు

భారత జట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు వినోద్ సెహ్వాగ్ ను పోలీసులు



అరెస్టు చేశారు. ఈ అరెస్టు రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసుకు సంబంధించి జరిగింది. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది. వినోద్ సెహ్వాగ్ కోర్టుకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, ఆయన అక్కడ కనిపించలేదు. దీంతో కోర్టు అతన్ని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించింది. అరెస్టు అనంతరం, అతన్ని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు 2023లో నమోదైంది. ఢిల్లీకి చెందిన ఝల్తా ఫుడ్ అండ్ బెవరేజెస్, దాని ముగ్గురు డైరెక్టర్లు వినోద్ సెహ్వాగ్, విష్ణు మిట్టల్, సుధీర్ మల్హోత్రాపై బద్దీకి చెందిన శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసింది. శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ న్యాయవాది వికాస్ సాగర్ మాట్లాడుతూ, జల్టా కంపెనీ తన కంపెనీకి రూ. 7 కోట్లు ఖరీదు చేసే కొంత సామగ్రిని సరఫరా చేయమని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఈ మొత్తాన్ని చెల్లించడానికి, జల్టా కంపెనీ జూన్ 2018లో ఫిర్యాదుదారు కంపెనీకి ఒక్కొక్కటి కోటి రూపాయల విలువైన 7 బ్యాంక్ చెక్కులను ఇచ్చింది. కానీ అవి బ్యాంకులో నిధుల కొరత కారణంగా, ఆ ఏడు చెక్కులు బౌన్స్ అయ్యాయి. ఈ విషయాన్ని నైనా ప్లాస్టిక్ కంపెనీ నిందితుడైన జల్టా కంపెనీకి తెలియజేసింది. రెండు నెలలు గడిచినా చెక్కులు క్లియర్ కాకపోవడంతో జల్టా కంపెనీకి వ్యతిరేకంగా లీగల్ నోటీసు జారీ చేసి, 15 రోజుల్లోపు డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే జల్టా కంపెనీ మాత్రం స్పందించలేదు. దీంతో వారిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో వినోద్ సెహ్వాగ్ బెయిల్ పిటిషన్ మార్చి 10న విచారణకు రానుంది. ఈ కేసు పరిణామాలు వినోద్ సెహ్వాగ్ భవిష్యత్తుపై ప్రభావం చూపించవచ్చని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వినోద్ సెహ్వాగ్, అతని సహచరులపై న్యాయ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఈ కేసు క్రికెట్ ప్రపంచంలో కూడా చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే వీరేంద్ర సెహ్వాగ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక ప్రముఖ ఆటగాడిగా ఉన్నారు. వినోద్ సెహ్వాగ్ అరెస్టు గురించి తెలిసిన ఆయన కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. దీంతోపాటు కేసు పరిష్కారం కోసం తదుపరి చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం.

# అన్నిరంగాల్లో మహిళలకు రేవంత్ ప్రభుత్వం ప్రాధాన్యం

**హైదరాబాద్:** అని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో , స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.

**మహిళలకు సమాన అవకాశాలు..**

'అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం



వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు.

**మహిళలకు వడ్డీ లేని రుణాలు..**

'ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రేవంత్ మాస్టర్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా నిన్న కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. రేపు ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.



ప్రధానంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచనలో తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఉంది. అందుకు సంబంధించిన ముసాయిదా బిల్లును కూడా సిద్ధం చేసింది. డ్రాఫ్ట్ బిల్లును కూడా సిద్ధం చేయడంతో పాటు నిన్న కేబినెట్ భేటీ ఆమోద ముద్ర కూడా పడింది. ఈనెల 12 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ఆ బిల్లుకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించి షెడ్యూల్ 9కి మార్పు చేసి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచుకునే అవకాశం కల్పించాలని కేంద్రాన్ని ప్రభుత్వం కోరనుంది. అందులో భాగంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు అన్ని పార్టీలు తమతో కలిసి రావాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది. ఈ నేపథ్యంలో ఆల్ పార్టీ ఎంపీల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్ని పార్టీలతో చర్చించి ఢిల్లీ స్థాయిలో తాము చేయబోయే పోరాటానికి అందరూ కలిసి రావాలని వినతి చేయనున్నారు.

# యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న కమలదళం

**హైదరాబాద్ :** తెలంగాణలో బీజేపీ స్పీడ్ పెంచబోతోంది. మూడు ఎమ్మెల్సీల్లో రెండింటిలో విజయం సాధించి మూడో స్థానంపై కూడా ప్రభావం చూపింది. ఇదే జోష్ కంటిన్యూ చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికారంలోకి రావాలని స్కెచ్ వేస్తోంది. అందులో భాగంగానే కొత్త నినాదాన్ని అందుకుంది. ఆ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నినదిస్తూ వచ్చిన బీజేపీ ఇప్పుడు ప్లాన్ బీని అమలు చేస్తోంది. సేవ్ తెలంగాణ – సపోర్ట్ బీజేపీ నినాదంతో ప్రజల ముందుకు వెళ్లేందుకు రంగం సిద్ధం చేస్తోంది. పదేళ్ల నుంచి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న సహాయం ప్రజలకు వివరించనున్నారు. ఇకపై వచ్చే ఎన్నికల అన్నింటిలో కూడా సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డి పోరాటం చేయడానికి రెడీ అయింది. అధికార పార్టీని కాదని ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం అంటే చిన్న విషయం కాదని బీజేపీ భావన. అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆ దిశగానే పార్టీ కార్యచరణ ఉండాలని బీజేపీ అధినాయకత్వం ఆలోచన. ఇప్పటి వరకు రాష్ట్ర అధ్యక్షుడిని నియమించలేదు. ప్రస్తుతానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇప్పుడు బీజేపీ భావజాలన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే వ్యక్తికి ఆ పగ్గాలు అప్పగించాలని కూడా చూస్తోంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, ఇక్కడ ప్రజలకు వ్యతిరేకంగా కాంగ్రెస, బీఆర్ఎస్ తీసుకుంటున్న నిర్ణయాలపై పోరాటం ఉద్ధృతం చేయబోతున్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై క్షేత్రస్థాయి నుంచే పోరాటం చేయాలని డిసైడ్ అయ్యారు. ఇదే విషయాన్ని గురువారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ కిషన్ రెడ్డి చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు చూపిన ఆదరణకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల విజయాన్ని తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తున్నట్టు చెప్పిన ఆయన... బీజేపీని అధికారంలోకి తీసుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పదేళ్లుగా జరుగుతున్న పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉంటున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పాలకులే మారుతున్నారు తప్ప పాలన తీరు మారడం లేదని ఆయన విమర్శించారు. అందుకే ప్రజలకు కొత్త మార్గం చూపేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని అందుకే తమ పార్టీని కూడా ప్రజల్లోకి మరింత స్పీడ్‌గా తీసుకెళ్తామన్నారు.




ముందుగా సంస్థాగతంగా పార్టీ పదవులు భర్తీ వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నామని వివరించారు. ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లలే నేతలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసినా తమను ఓడించలేకపోయారని గుర్తు చేశారు కిషన్ రెడ్డి. ఇది తమ బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఇకపై అసెంబ్లీలో, బయట ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వదిలి పెట్టబోమని వార్నింగ్ ఇచ్చారు. పసలేని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలను ప్రజలు తిప్పికొట్టారని కిషన్ రెడ్డి అన్నారు. అందుకే ఇలాంటి ఆరోపణలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని సూచించారు. అయినా మారకుండా అదే రిపీట్ చేస్తే ఇలాంటి ఫలితాలే పునరావృతమవుతాయని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల మనసులు గెలుచుకునేందుకు బీజేపీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఎలా ఉంటుందో గురువారం ప్రెస్‌మీట్‌లో కిషన్ రెడ్డి చెప్పకనే చెప్పారు. త్వరలోనే అన్ని పదవులు భర్తీ చేసి రాష్ట్ర కేడర్‌లో నయా జోష్ నింపుతారమన్నారు. ఇకపై నేతలంతా ప్రజల్లో ఉండి ప్రభుత్వాని ప్రశ్నిస్తూ వచ్చే ఎన్నికల లక్ష్యంగా పని చేయాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు.

## భారీగా ఐపీఎస్‌ల బదిలీ

-మొదటిపేజీ తరువాయి

సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర సీఐడీ ఐజీగా ఎన్.శ్రీనివాసులు రామగుండం సీపీగా అంబర్ కిశోర్ ఝా నిజామాబాద్ సీపీగా సాయిచైతన్య సంగారెడ్డి ఎస్పీగా సంతోష్ పంకజ్ వరంగల్ సీపీగా సన్ ప్రీత్‌సింగ్ నార్కొటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్ భువనగిరి డీసీపీగా అక్షాన్స్ యాదవ్ సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్ కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర సీఐడీ ఐజీగా ఎన్. శ్రీనివాసులు నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య మంచిర్యాల డీసీపీగా భాస్కర్ పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్

## అర్హులైన వారికి రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి



ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీలు ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

అన్ని పదవులు భర్తీ చేసి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఎమ్మెల్సీ బరిలో ఓసీ కేటగిరి నుంచి వేం నరేందర్ రెడ్డి, పారిజాత నరసింహ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, కుమార్ రావు, కుసుమ కుమార్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. బీసీ కేటగిరి నుండి ఇరవత్రి అనిల్, కొనగాల మహేష్, జెర్పేటి జైపాల్, గాలి అనిల్ ఉన్నారు. ఎస్సీ కేటగిరి నుండి అద్దంకి దయాకర్, జ్ఞాన సుందర్, దొమ్మటి సాంబయ్య, రాచమల్ల సిద్దేశ్వర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఎస్టీ నుంచి బెల్లయ్య నాయక్ , బానోతు విజయాభాయి, రేఖా నాయక్ పేర్లను హైకమాండ్ పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా.. తెలంగాణ ఎమ్మెల్సీల నామినేషన్ల దాఖలుకు ఈ నెల 10 చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఇప్పటికే వడపోత ప్రక్రియ ప్రారంభించారు. పలువురి పేర్లను ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఈనెల 20న ఎమ్మెల్సీ ఎన్నికల జరుగుతున్న క్రమంలో ఖాళీ అయిన ఐదు స్థానాలలో నాలుగు కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశం ఉంది. ఇక, నాలుగు సీట్లలో ఒకటి సీపీఐకి ఇస్తారని ప్రచారం జరుగుతోంది.

## కాంగ్రెస్ ఓటమికి కారణం ఎవరు...

**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సర్కార్ కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయంగా గట్టి ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో అధికార పార్టీని తోసిరాజని రెండింటిని బీజేపి తన్నుకుపోయింది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ఇప్పుడు రాజకీయంగా ఇరకాటంలో పడిందనే చెప్పాలి. అధికార పార్టీ హోదాలో కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్సీ స్థానం గెలవకపోవడం రేవంత్ సర్కార్ కు పెద్ద దెబ్బగా కాంగ్రెస్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్వయాన సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలోకి దిగినా అనుకున్న ఫలితాలు రాలేదు. సిట్టింగ్ స్థానం కోల్పోవడమే కాకుండా అది తమ బద్ద శత్రువైన బీజేపీ ఖాతాలో పడటం హస్తం నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. 15 నెలల అధికారంలో తాము అన్ని హమీలు నెరవెర్చుతున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తూ వచ్చింది. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని ప్రచారం చేసినా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. బీసీ నినాదంతో కాంగ్రెస్ లబ్ధి పొందాలని ప్రయత్నం చేసినా అది బూమ్ రాంగ్ అయింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిలుపుకున్న వైనానికి ఈ ఫలితాలు సాక్ష్యంగా ఉన్నాయి. ఉమ్మడి కరీంగనర్ – నిజామాబాద్– ఆదిలాబాద్– మెదక్ జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. హోరా హోరీ ఇద్దరి మధ్య విజయం దోబూచులాడినా, రెండో ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపుతో బీజేపి ముందుకు పోగా, కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా బీజేపీ బలపర్చిన కొమరయ్య గెలుపొందారు. ఇలా ఉత్తర తెలంగాణలో కీలకమైన రెండు స్థానాలను బీజేపీ గెల్చుకోవడం కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలిందని చెప్పాలి. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రెండు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇక బీఆర్ఎస్ ఈ ఎన్నికల బరి నుండి తప్పుకుంది. దీంతో రెండు జాతీయ పార్టీలు గెలుపు కోసం తీవ్రంగా పని చేశాయి. కరీంనగర్ – నిజామాబాద్– ఆదిలాబాద్ – మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 15 జిల్లాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అంటే అక్కడి పట్టభద్రుల తీర్పుగా ఈ ఎన్నికల ఫలితాన్ని చూడాల్సి ఉంది. అంతే కాకుండా ఇది నేరుగా రెండు జాతీయ పార్టీల మధ్య పోటీ. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్– బీజేపీలు పోటీ పడుతున్నాయి. తమకు బలం లేని చోట మిత్రపక్షాల కూటములతో పోటీ పడుతున్నాయి. అయితే ఇక్కడి ఎన్నికల్లో రెండు పార్టీలు నేరుగా పోటీ పడటంతో అటు కాంగ్రెస్ సర్కార్ , ఇటు బీజేపీ రెండు చాలా ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకున్నాయి. బీజేపీ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ , బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకుని పని చేశారు. అటు సీఎం రేవంత్ రెడ్డి, పీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రులు, అధికార పార్టీఎమ్మెల్యేలు అదే రీతిలో ప్రచారం చేశారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెల్చుకోవడంతో బీజేపీలో జోష్ పెరిగింది. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ట్రాయంగిల్ పోటీని ఎదుర్కొన్న కాషాయం పార్టీ 8 అసెంబ్లీ స్థానాలను, 8 ఎంపీ స్థానాలను గెల్చుకుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీతో జరిగిన ఎమ్మెల్సీ పోరులో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను రెండు బీజేపీ ఖాతాలో పడ్డాయి. దీంతో రాష్ట్రంలోని చట్ట సభల్లో కాషాయ పార్టీకి పది మంది సంఖ్యా బలం అంటే రెండు అంకెల స్కోరు కు చేరడం విశేషం. ఓవరాల్ గా 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, మరో ఆరుగురు ఎంపీలు, ఒక రాజ్య సభ సభ్యుడు , తాజాగా ఇద్దరు ఎమ్మెల్సీల బలం బీజేపీది. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపుతో కమలం పార్టీ ఉత్తర తెలంగాణలో తన బలాన్ని సుస్థిరం చేసుకుందనే చెప్పాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు కమల నాధులు ఇప్పటి నుండే కసరత్తు ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బరిలోకి దిగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ పార్టీ ఒక్క స్థానం గెలవలేకపోయింది. బీఆర్ఎస్ కు తమ విజయాలతో చెక్ పెట్టడం ద్వారా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామేనని బీజేపీ నేతలు చెప్పుకునే పరిస్థితి కల్పించారు. స్థానిక సంస్థల్లోను కమలంను వికసింపజేస్తే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అధికార పీఠమేనని పార్టీ నేతలు చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పటికే కేంద్రంలోని ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు వ్యూహాలు రచిస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే బీజేపీ రాష్ట్ర పార్టీకి కొత్త సారధి నియమితుడవుతాడని కమలం సీనియర్లు చెబుతున్నారు. ఈ విజయం ఇచ్చిన జోష్ తో రానున్న రోజుల్లో బీజేపీ అధికార పీఠం దక్కించుకునే దిశగా సాగుతుందని చెప్పక తప్పదు.ఆ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ కుల గణన పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడటం కూడా పార్టీకి నష్టం చేకూర్చింది. అంతే కాకుండా ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు అన్యాయం జరిగిందని ఇందుకు కాంగ్రెస్ పార్టీయే కారణమంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన కామెంట్స్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో కొంత నష్టం చేశాయని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి.

# సంపాదకీయం

## పునర్విభజనపై పునరాలోచన

భారత దేశం అనేక సంస్కృతులు, భాషలు, మతాలు కలిపిన మిశ్రమ దేశం. 'భారత దేశం అంతా ఒక్కటిగా ఉంటుంది' అనే భావన ప్రాచీన కాలం నుంచీ కొనసాగుతున్నది. మన దేశం గొప్పదని, కశ్మీర్ టూ కన్యాకుమారి (ఉత్తరాన్నించి దక్షిణం వరకు) ప్రతి భారతీయుడు ఒక్కటిగా ఉంటారని గర్వంగా చెప్పుకుంటాడు. భరతమాత ముద్దు బిడ్డలమని ప్రతి ఒక్కరూ గౌరవంగా భావిస్తారు. ఇది భారతదేశంలోని అంతర రాష్ట్ర అనుబంధాన్ని, సామరస్యాన్ని చాటుతుంది. కానీ రాజకీయాలు ఈ అందమైన భావనకు ప్రతికూలంగా మారుతున్నాయా? అని చర్చ జరుగుతోంది. భారత్‌లో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య క్రమంగా పెరిగిపోతున్న వివక్ష, రాజకీయ వర్గాల మధ్య అసమానతలు, సామాజిక శక్తి సామరస్యాన్ని భంగం చేయడంలో ఎంతగానో పాత్ర పోషిస్తున్నాయి. 8 దశాబ్దాల స్వాతంత్ర్య పోరాటం తర్వాత, ఎక్కువ మంది ఉత్తరాదివారు ప్రధాని పదవిని ఎప్పటికప్పుడు ఆక్రమించుకున్నారు. కానీ దక్షిణాది ప్రాంతం నుండి మాత్రం పివి నరసింహారావు, దేవెగౌడ వంటి ఇద్దరు ప్రధానులు మాత్రమే వచ్చిన సంగతి మనకు తెలుసు. భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టబోతున్నారు. ఈ ప్రక్రియ 2026లో అమలవుతుంది. ఇందులో పార్లమెంట్ సీట్ల సంఖ్య పెరిగిపోతుంది. అయితే, ఈ సీట్లు పెరిగేటప్పుడు దక్షిణాదికి తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందని మేధావులు, ప్రజాస్వామ్యప్రియులు భావిస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ప్రాతిపదికన చేపట్టబడుతోంది. దీనితో దక్షిణాది రాష్ట్రాలకు కొత్త ఎంపి సీట్లు సాధించడంలో కఠినతరం అవుతుందని చెప్పబడుతోంది. డీలిమిటేషన్ ప్రక్రియలో కొత్త ఎంపి సీట్లు జనాభా ప్రాతిపదికన కేటాయించబడతాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించడంలో ముందంజలో ఉన్నాయి. వీటిలో మౌలిక విధానాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో అధిక మెరుగుదలతో, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎంతో ముందుంది. కానీ, ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ఆధారంగా, దక్షిణాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు లభించకపోవడం, అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలలో సీట్లు పెరిగిపోవడం ప్రతికూలతలను సృష్టిస్తుంది. ప్రస్తుత డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంట్ సీట్ల కేటాయింపును తిరిగి ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రక్రియను ముందే అంచనా వేసి, రెండు సంవత్సరాల క్రితం బిజెపి పాలకులు పార్లమెంట్ కొత్తభవనం నిర్మాణం ప్రారంభించారు. ఇందులో మొత్తం 888 సీట్ల పరిమాణం తో కొత్త భవనం నిర్మాణం చేపడుతూ పార్టీ తమ రాజకీయ లౌక్యాన్ని ప్రదర్శించడంలో పాల్గొన్నారని భావిస్తున్నారు. ఇది పలు ప్రశ్నల్ని కలిగిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పార్లమెంట్‌లో మొత్తం 547 సీట్ల స్థానంలో 846 సీట్లు ఉండవచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం జాతీయ రాజకీయ వ్యవస్థలో కాంట్రవర్సీని కలిగిస్తోంది. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు భారీ సంఖ్య లో సీట్లు పొందబోతున్నాయి. ఉదాహరణకు ఉత్తరప్రదేశుకు 80 నుంచి 122 సీట్లు, బీహార్‌కు 40 నుంచి 70 సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల పెరుగుదల చాలా తక్కువగా ఉంటుందని అంచనా. తెలంగాణకు 17 -20, ఆంధ్రప్రదేశుకు 25 -28, తమిళనాడుకు 39- 41, కేరళకు 20- 19 సీట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ పరిణామంలో, ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం పెరిగిపోతుండగా, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగడం మొదలవుతుంది. ఈ పరిస్థితి ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ శక్తిని పెంచి, దక్షిణాది రాష్ట్రాల శక్తిని బలహీనపరుస్తుంది. ఇది శాశ్వతంగా ఉత్తరాది ఆధిపత్యాన్ని నెలకొల్పే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ప్రజాస్వామ్యవాదులు ఈ పరిణామాన్ని అంగీకరించలేక పోతున్నారు. దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు, దీనిని వాయిదా వేసింది. ఆమె భావన ప్రకారం, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. ఇక్కడ జనాభా నియంత్రణకు కీలకమైన నిర్ణయాలు తీసుకున్న కొన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉండటంతో, ఈ విధానం అమలుచేస్తే వారి గాయాలు మరింత పెరిగిపోతాయని ఆమె అంగీకరించారు. 2001లో ప్రధానిగా ఉన్న అటల్ బిహారి వాజ్‌పేయీ కూడా దీనికి ఇలాగే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన కూడా ఈ డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేసేందుకు ప్రయత్నించారు. ఆయన అభిప్రాయ ప్రకారం, దక్షిణాది రాష్ట్రాలు అనేక రంగాలలో అభివృద్ధిని సాధించడంతో, డీలిమిటేషన్ ప్రక్రియను వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్యాయం చేయకుండా నిర్వహించాల్సిన అవసరం ఉంది. 2026లో జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయడం అనేది పెద్ద చర్చకు దారితీస్తుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు సీట్లు పెరిగితే వారి రాజకీయశక్తి పెరుగుతుంది. కానీ దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గడంతో వారి ప్రభావం తగ్గిపోతుంది. ప్రజాస్వామ్యవాదులు ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచి, ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే అధిక శక్తి ఇవ్వడం వల్ల రాజకీయ సమతుల్యతకు ముప్పు అని అంటున్నారు. తమిళనాడుకు సీట్లు తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా డీలిమిటేషన్ ద్వారా ఒక్క సీటు కూడా తగ్గబోదని చెప్పారు. కానీ, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడుకు మరింత సీట్లు తగ్గే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోందిడీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయిస్తే, ఉత్తరాది ప్రాంతం దక్షిణాది మీద శాశ్వత ఆధిపత్యం ఏర్పడుతుందని ప్రజాస్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల ఓట్లు, సీట్లు పెరిగితే, దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గి, దేశం ఏకపక్షంగా ఒకే పార్టీ ఆధీనంలో ఉండేలా మారవచ్చని విశ్లేషిస్తున్నారు. కొంత మంది బిజెపి హిందీ బెల్ట్‌లో పట్టు పెంచుకుంటుందని కూడా అభిప్రాయపడుతున్నారు. జనాభా ఆధారంగా జరిగిన డీలిమిటేషన్, బిజెపికి లాభం చేకూర్చే అవకాశం కల్పిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయింపుతో బిజెపి ఒకే పార్టీగా ఉత్తరాది రాష్ట్రాల్లో అధిక శక్తిని పొందవచ్చు. దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడం సులభమవుతుంది. ఇది భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పును సూచిస్తుంది. ఈ డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే, వాటి రాజకీయ శక్తి తగ్గిపోతుంది. దక్షిణాది రాష్ట్రాలు ఈ విషయంలో తీవ్ర పోరాటం చేయాలి, ప్రజల్లో చైతన్యం పెరిగి, సమర్థవంతమైన ప్రతిస్పందన ఇవ్వడం అవసరం. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటానికి కీలకమై ఉంటుంది. భారత దేశంలో రాజకీయాలు, ప్రజాస్వామ్యం, సమతుల్యతపై డీలిమిటేషన్ ప్రక్రియ అనేక ప్రశ్నలను తెస్తోంది. ఈ ప్రక్రియ అమలులోకి వచ్చినప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మరింత బలహీనంగా మారే అవకాశం ఉంది. అలాగే ఉత్తరాది రాష్ట్రాలు అధిక శక్తిని పొందవచ్చు. దీనివల్ల భారత దేశంలో ఒక కొత్త రాజకీయ వ్యవస్థ ఏర్పడే అవకాశముంది. డీలిమిటేషన్ ప్రక్రియ భవిష్యత్తులో ఉత్తరాది- దక్షిణాది రాష్ట్రాల మధ్య రాజకీయ సమతుల్యతను భారీగా ప్రభావితం చేసే అవకాశం కలిగినది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించడం, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాముఖ్యతను తగ్గించే దిశగా పని చేస్తుంది. ఈ పరిణామాల ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉంటుంది.

# మహిళల హక్కుల పట్ల అవగాహన ఏదీ?

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికం సహా అనేక రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంతోపాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారు. అయితే వందేళ్లుగా, ఈ వేడుకలు జరుపుకుంటున్నా, నేటికీ మహిళ లు అనేక సమస్యల వలయలలో కొట్టు మిట్టా డుతునే ఉన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్మిక ఉద్యమం నేపద్యం ఉంది. 1908 సంవత్సరంలో మహిళలకు తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్ నగరంలో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన చేశారు. మహిళల ఈ డిమాండ్లకు సానుకూలమై, అమెరికాలోని సోషలిస్టు పార్టీ అధికారంలోకి వచ్చాక 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిం చాలన్న ప్రతిపాదన కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం - శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించిన నేపథ్యం ఉంది. మహిళలు ఈ సమ్మెకు దిగిన దినం అప్పట్లో రష్యాలో అనుసరించే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అత్య ధిక దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కొంటున్నారు. 1975వ సంవత్సరం లోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించ టం ప్రారంభించింది. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్: "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వం"... అయితే మహిళ లపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతు న్నాయి. రాజ్యాంగం ఎన్నో హక్కు లు కల్పించినా వాటిపై అవగాహన లేక పోవడంతో మరింత అన్యా యాలకు గురవు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కో వడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది. భారతీయ మహిళలందరికిని సమానత్వం( నిబంధన14), వివక్ష లేకుండుట (నిబంధన 15(1), సమానావకాశాలు కల్పించడం (నిబంధన16), సమాన పనికి సమాన వేతనం (నిబంధన 39(డి), వీటితో బాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధన లను అనుమతించడం (నిబంధన 15(3), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం(నిబంధన 51(ఎ) (ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలో ఉపశ మనానికి (నిబంధన 42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యంగా సవరణ ప్రకారం



సదుపాయాలను అనుమ తించడం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది. సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం - స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయ వచ్చు. 376 సెక్షన్ కింద18 ఏళ్ల లోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది. 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపు లకు గురిచేస్తే వారిపై చర్య తీసుకు నేందుకు సెక్షన్ ఉపయోగ పడు తూ, ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్- ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహిం చినా ఈ సెక్షన్ కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ - మహిళ లతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువు లను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబం ధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376-బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.

# లైంగిక వేధింపులపై చట్టపర చర్యలు

పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడటం వారి ప్రాథమిక హక్కులను హరించడమే. ఆయా సందర్భాలలో మహి ళలు అన్యాయానికి, అసమానత లకు, గురవుతుండడం తరుచూ జరుగుతున్నదే. లింగసమానత్వం విషయంలో ఆశించిన స్థాయిలో సమాజంలో మార్పు రాకుండా ఉండడం చూస్తున్నదే. లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ పేరుతో జరిగే అనిష్టపూర్వక, ఆమోద యోగ్యం కాని లైంగిక ప్రవర్తనలు భారతదేశంలోనే కాక ప్రపంచ మంతటా అడ్డుకట్ట వేయలేకపోతుండడం పాత విషయమే. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నేరాల్లో అత్యధిక భాగం పురుషులు వల్ల మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలే. అయితే ఏ మహిళ గానీ, పురుషుడు గానీ తమ వ్యక్తిగత గౌరవానికి హెూదాకూ భంగం కలిగించే అటువంటి ప్రవర్తననూ దానివల్ల వ్యక్తులకూ, సంస్థలకూ, సమాజానికి జరిగే హానికర ప్రభావాలనూ సహించ వలసిన అవసరం లేకుండా ప్రపంచ దేశాలు పకడ్బందీ చర్యలు గైకొంటున్నాయి. అలాంటి ప్రవర్తనా ధోరణిని అణిచివేయ వలసిన అవసరాన్ని గుర్తించి అనేక దేశాలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులని నిషేధిస్తూ, వాటికి వ్యతిరేకంగా చట్టబద్ధమైన చర్యల్ని చేపట్టాయి. పని ప్రదేశాల్లో మహిళల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నిరోధం, నివార ణ, పరిహారాలు) చట్టం, 2013 ను ఆమోదించడం ద్వారా భారతదేశం కూడ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై చర్యలను బలోపేతం చేసింది. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారత దేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నించి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం. ఇది 2012 సెప్టెంబరు 3న లోక్ సభ ఆమోదం పొందింది. తర్వాత రాజ్య సభలో 2013 ఫిబ్రవరి 26న ఆమోదం పొందింది. ఈ బిల్లు చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చింది. మహిళల మీద పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. పని ప్రదేశాల్లోని లైంగిక వేధింపులకు వ్యతిరేకమైన ఫిర్యాదులకు పరిహా రం అందేలా చూస్తుంది. మతం, జాతి, కులం, లింగ భేదం, లేదా ఇతరముల ఆధారంగా జీవన హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛను అరికట్టడానికి



వీలు లేదని రాజ్యాం గం స్పష్టం చేస్తున్నది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమాన హక్కులను ఉల్లంఘిస్తుంది. అంతేకాక ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, హుందాగా జీవించే హక్కు, ఏ వృత్తి, ఉద్యోగం, వాణిజ్యం లేదా వ్యాపారం అయినా చేపట్టే హక్కుల లో నే లైంగిక వేధింపులు లేని వాతా వరణంలో పని చేసే హక్కు కూడా ఉంది. లైంగిక వేధింపులనేవి మహిళలకు సమాన అవకాశాలకూ సమానత్వ ప్రాతిపదికను పొందేందుకు అడ్డంకు అవుతాయదన్న కారణంగా భారత ప్రభుత్వం ప్రత్యేకించి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంలో నిబద్ధతను కన పరిచాయి. అలాగే మార్గదర్శ కాలను లేబర్ కమీషనర్లకు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలకు మార్గదర్శక సూత్రాలను రూపొందిం చడం జరిగింది. పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగుల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిహారాలు) చట్టం 2013, అమలులో భాగంగా, కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాల్లోనూ, జిల్లా స్థాయిల్లోనూ, ఉద్యోగుల, పనివార ల, మహిళా సంస్థల్లోనూ ఉపయో గించేందుకు ఎప్పటికప్పుడు యీ చట్టం లోని మార్గదర్శక సూత్రాలను వర్తమాన పరిస్థితులకు అనుగుణం గా మెరుగుపర్చుకోవచ్చునని నిర్ణయించడం జరిగింది. ఒకే చోట పనిచేస్తున్న సమయంలో మగ, ఆడవాళ్ల, మధ్య స్నేహపూర్వక బంధాలు ఏర్పడటం సర్వ సాధారణం. అయితే కొన్ని సందర్భా లలో వారి మధ్య సంభాషణలు, ప్రవర్తనలు శ్రుతి మించే అవకాశమూ ఉంటుంది. ఇద్దరికీ ఇబ్బంది లేనప్పుడు ఎలాంటి సమస్యా లేదు. పరస్పర అంగీకారం కొరవడి, మహిళ అభ్యంతరం చెప్పాక కూడా అవతలి వ్యక్తి అలానే వ్యవహరిస్తే అది లైంగిక వేధింపు కిందకే వస్తుంది. వేధించే వ్యక్తి ఆఫీసులో తమకంటే పై స్థాయిలో ఉన్నవాడైతే, వాళ్లపై ఫిర్యాదులు తమ ఉద్యోగా లకు ఎసరు పెట్టే ప్రమాదం ఉందని వారు భయపడుతు న్నారు. అందుకే వారు ధైర్యంగా ఫిర్యాదు చేయ లేకపోతు న్నారు. ఒక్కో సందర్భం లో ఆ వ్యక్తి ఏదైనా చేస్తాడనే భయం తో కూడా మహిళ లు మౌనంగా ఉండిపోతున్నారు. చట్ట ప్రకారం పది మందికన్నా ఎక్కువ సిబ్బంది ఉన్న ప్రతి సంస్థా 'అంతర్గత ఫిర్యాదుల కమిటీ'ని ఏర్పాటు చేయాలి. దానికి ఒక సీనియర్ మహిళా ఉద్యోగి నాయ కత్వం వహించాలి. అందులో సగానికి పైగా మహిళా సభ్యులుం డాలి. మహిళల కోసం పనిచేసే ఏదో ఒక ఎన్జీవో ప్రతినిధికి కూడా అందులో సభ్యత్వం ఉండాలి. పదిమందికంటే తక్కువ సిబ్బంది ఉన్న సంస్థల్లో ఎవరైనా మహిళా ఉద్యోగి వేధింపులకు గురైతే, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయాలి.

# మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటిక రామస్వామి, పోలే రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల కాలంగా అలుపెరుగని పోరాట ఫలితమే ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ అని వారి సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమ కష్టాలు తెలిసినది కాబట్టే వర్గీకరణకు మద్దతు ప్రకటించాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం యావత్ మాదిగ ప్రపంచం రేవంత్ రెడ్డికి కృతజ్ఞులై ఉంటారని సందర్భంగా వారు గుర్తు చేశారు. స్వార్థ రాజకీయాల కోసం కొన్ని రాజకీయ శక్తులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పండిన చివరికి మాదిగల ఆకాంక్షన నెరవేరిందని ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం జరిగిన ధర్మ యుద్ధంలో అంతిమ విజయం మాదిగ లేదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈనెల 6న జరిగిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్లో ఏబిసిడి వర్గీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ మంత్రి వర్గానికి రాష్ట్ర నేతలకు మాన్యులో మందకృష్ణ మాదిగ వారు ప్రత్యేకంగా కృతజ్ఞత ఆ భినందనలు తెలియజేశారు

# మార్కెట్ యార్డ్ లో వేరు శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ద్వారా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వేరుశనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో నూతనంగా వేరుశనగ కొనుగోలు కేంద్రం ప్రారంభ మైన సందర్భంగా రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ల మనీలా సంజీవ్ యాదవ్,సింగల్ విండో ఛైర్మెన్ జనార్దన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుమండ్ల రమేష్ మాతృ మూర్తి పెరుమండ్ల లచ్చమ్మ, ఆరోగ్యంతో బాధ పడుతూ తెల్లవారుజామున మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. డోకూరి ప్రభాకర్ రెడ్డి,5,000 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ అధినేత శ్రీనివాస్ రెడ్డి,4,000 రూపాయలు , కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పరామర్శించి 6000/ రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫు మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, పోతుగంటి మైసయ్య.అవంచ నర్సింహారెడ్డి, మీసేవ మల్లేష్, తుమ్మ నరసింహ, పోతుగంటి గణేష్, రమేష్, నూకం శేఖర్, కటిక వెంకటేష్, పురుషోత్తం, పోతుగంటి సురేష్, జూలపల్లి శ్రీను,మల్లేష్, యాదయ్య, చందు, శశి, భాస్కర్ సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తల్ మండల కేంద్రంలో చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, వేసవికాలం వచ్చి నందువలన ఎండలు రోజు రోజూ కు విపరీతంగా మండిపోవడం వలన ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్ పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# .ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## కార్మిక సంఘాలకు కార్మిక సమస్యలపై చర్చించే అవకాశం ఇవ్వాలి

## ఆర్ఎఫ్ సిఎల్, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు తోకల రమేష్



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఆర్ ఎఫ్ సి ఎల్ లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ మూలంగా అధికారులు పెట్టిన టార్గెట్కు మించి యూరియా ఉత్పత్తి కొనసాగుతున్నది. కానీ కాంట్రాక్ట్ కార్మికుల శ్రవణ మాత్రం యాజమాన్యం గుర్తించడం లేదు. ఎంతగానో పోరాడి సాధించుకున్న ఈ పరిశ్రమ మూలంగా ఏమాత్రం ఇక్కడ నిరుద్యోగ యువత కు ఇక్కడి ప్రాంత నిర్వాసితులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదు. ఇప్పటివరకు యాజమాన్యం సి ఎస్ ఆర్ ఫండ్స్ తో ప్రభావిత గ్రామాలను ఏమాత్రం అభివృద్ధి మొదలు పెట్టలేదు. పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకపోయినప్పటికీ కార్మిక చట్టాలు అమలుకు నోచుకోకపోయినప్పటికీ యాజమాన్యం మాత్రం పట్టించుకోవడం లేదు. విదిలేని పరిస్థితుల్లో ఒక యూనియన్ సమ్మె నోటీస్ ఇస్తే, మేమే పరిష్కరిస్తామంటూ మరొక యూనిట్ ముందుకు వస్తుంటే యాజమాన్యం మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నది. ఆర్ ఎఫ్ సి ఎల్ లో కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరిస్తే సమ్మె అవసరం కూడా సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వానికి యాజమాన్యానికి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా విజ్ఞప్తి చేస్తున్నది. కార్మిక చట్టాలను అమలు చేయాలని. కార్మిక సంఘాలకు కాంట్రాక్టు కార్మిక సమస్యలపై చర్చించే అవకాశం స్వేచ్ఛను కల్పించాలని యాజమాన్యాన్ని ఆర్ఎఫ్ సిఎల్, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు తోకల రమేష్ డిమాండ్ చేశారు.

# కల్వకుర్తిలో నూతనంగా 100 పడకల హాస్పిటల్ మంజూరు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :**౦ కల్వకుర్తి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు అయినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు అదేవిధంగా మన పాత ఆసుపత్రిని మాతా శిశు సంరక్షణ కేంద్రం మంజూరు చేస్తూ గవర్నమెంట్ ఆర్డర్ రావడం కల్వకుర్తి ప్రాంత ప్రజలకు ఒక వరంగా భావిస్తూన్నమని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. ఆస్పత్రి పడకలు పెంచడం వల్ల సిబ్బంది సంఖ్య కూడా చాలా వరకు పెరిగి వచ్చే రోగాలకు సకాలంలో సరైన చికిత్సను అందించడానికి అనుకూలం అవుతుంది. కలెక్టర్ మరియు ఆర్డీవో తో కలిసి స్థలం పరిశీలన చేయడం జరిగింది. కావున వీలైనంత త్వరలో నూతన భవన నిర్మాణ కార్యక్రమాలను చేపట్టాలని సంబంధిత విభాగ అధిపతిని ఆదేశించే విధంగా చూడాలని మంజూరు చేసిన ఆరోగ్య శాఖ మంత్రి తాజా దామోదర్ రాజనర్సింహా కి కల్వకుర్తి ప్రాంత ప్రజల తరపున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా రిక్షా కార్మికులకు పని తో పాటు ఆరోగ్య భద్రత కూడా ఉండాలి.

## 33 వ డివిజన్ లో జరిగిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఖని మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష

## మహిళా రిక్షా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

## మహిళా రిక్షా కార్మికులను ఘనంగా సన్మానించిన మద్దెల దినేష్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** మహిళా రిక్షా కార్మికులకు పని తో పాటు ఆరోగ్య భద్రత కూడా ఉండాలని ఖని మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరిష అన్నారు . శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 33 వ డివిజన్ లో జరిగిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ లో ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించె మహిళ కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని వారి పాత్ర మరువలేనిదని అన్నారు. రిక్షా కార్మికులు నిరంతరం కష్టపడి పని చేస్తూ ఇంటింటికి చెత్త సేకరించి పారిశ్రామిక ప్రాంతాన్ని శుభ్రపరచడంలో ముందు వరుసలో ఉన్నారని ఆమె అన్నారు. కష్టపడి పని చేస్తున్న మహిళా రిక్షా కార్మికులు వారి కుటుంబాల కోసం ఆరోగ్యాలు కూడా కాపాడుకోవాలని ఆమె అన్నారు. మహిళా రిక్షా కార్మికులు ఆరోగ్యాంగా ఉంటేనే వారి కుటుంబం బాగుంటుందని, వారికి ఉద్యోగ భద్రత తో పాటు ఆరోగ్య భద్రత కూడా ఉండాలని , వారి సేవలు, చేసే కృషి మరువలేనిదని ఆమె అన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ నిరంతరం చెత్తా చెదారం, దుర్వాసన ల మధ్యే ఉంటారని ఐనా, మహిళా కార్మికులు అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఒక వేళ వారు అనారోగ్యం పాలైతే ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేసుకునేంత స్తోమత వారికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక నుంచి ఐన రిక్షా కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. భవిష్యత్తులో ఆరోగ్యపరంగా సమస్యలు ఏర్పడితే ఖర్చు లేకుండా వైద్య సేవలు ప్రభుత్వం అందించాలన్నారు. ఏఐటియుసి కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.ఏ గౌస్ మాట్లాడుతూ రిక్షా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందని ఆయన డిమాండ్ చేశారు అనంతరం దాదాపు వంద మంది రిక్షా మహిళా కార్మికులకు శాలువా కప్పి సత్కరించి షీల్డ్ అందజేయడం జరిగిందన్నారు. ఇంకా డివిజన్ పెద్ద మనుషులు మేదరి శ్రీనివాస్, పెర్క శ్రీనివాస్, తాళ్ళపల్లి రవి, ఇందూరి రాజేశ్వర్ రావు, పొగాకు గోవర్ధన్, మానవ వికాస వేదిక, నాయకులు జూల మొహన్, ఎజ్జ రాజయ్య, రాజనర్సు, దప్పు రాజు, గంగారపు ప్రసాద్, అబ్బు, యాకుబ్, మరియు మహిళలు, పద్మ అనసూర్య, అరుణ, సౌజన్య, లలిత, వెంకటమ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.


# .ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## కార్మిక సంఘాలకు కార్మిక సమస్యలపై చర్చించే అవకాశం ఇవ్వాలి

## ఆర్ఎఫ్ సిఎల్, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు తోకల రమేష్




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఆర్ ఎఫ్ సి ఎల్ లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ మూలంగా అధికారులు పెట్టిన టార్గెట్కు మించి యూరియా ఉత్పత్తి కొనసాగుతున్నది. కానీ కాంట్రాక్ట్ కార్మికుల శ్రవణ మాత్రం యాజమాన్యం గుర్తించడం లేదు. ఎంతగానో పోరాడి సాధించుకున్న ఈ పరిశ్రమ మూలంగా ఏమాత్రం ఇక్కడ నిరుద్యోగ యువత కు ఇక్కడి ప్రాంత నిర్వాసితులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదు. ఇప్పటివరకు యాజమాన్యం సి ఎస్ ఆర్ ఫండ్స్ తో ప్రభావిత గ్రామాలను ఏమాత్రం అభివృద్ధి మొదలు పెట్టలేదు. పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకపోయినప్పటికీ కార్మిక చట్టాలు అమలుకు నోచుకోకపోయినప్పటికీ యాజమాన్యం మాత్రం పట్టించుకోవడం లేదు. విదిలేని పరిస్థితుల్లో ఒక యూనియన్ సమ్మె నోటీస్ ఇస్తే, మేమే పరిష్కరిస్తామంటూ మరొక యూనిట్ ముందుకు వస్తుంటే యాజమాన్యం మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నది. ఆర్ ఎఫ్ సి ఎల్ లో కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరిస్తే సమ్మె అవసరం కూడా సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వానికి యాజమాన్యానికి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా విజ్ఞప్తి చేస్తున్నది. కార్మిక చట్టాలను అమలు చేయాలని. కార్మిక సంఘాలకు కాంట్రాక్టు కార్మిక సమస్యలపై చర్చించే అవకాశం స్వేచ్ఛను కల్పించాలని యాజమాన్యాన్ని ఆర్ఎఫ్ సిఎల్, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు తోకల రమేష్ డిమాండ్ చేశారు.

# దళిత మహిళను హత్య చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** జగిత్యాల జిల్లా రాయికల్ లో ఆశ వర్కర్ గా పనిచేస్తున్న దళిత మహిళను విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సందర్భంలో ఆమెను అత్యాచారనికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశ వర్కర్స్ తో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రపికసుల్తానా మాట్లాడుతూ, మహిళలకు నేటి సమాజంలో ఇంత డెవలప్మెంట్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ మహిళలు ఏ రంగంలో చూసిన స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితులు కరువయ్యాయని అదే విధంగా అత్యాచారం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి శిక్షించడానికి కూడా పోలీసులు మీనా మీసాలు లెక్కపెట్టడం చూస్తే బాధేస్తుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుభద్ర,భాగ్యలక్ష్మి, శైలజ, రామేశ్వరమ్మ, హసీనా, స్వాతి మరియు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ కల్వకుర్తి డివిజన్ కార్యదర్శి జమాలుద్దీన్ మరియు ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బొల్లె జగన్ పాల్గొన్నారు.

# నేడు కల్వకుర్తి నియోజక వర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నేడు మహిళా దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని కేజీవీబీ పాఠశాల జూనియర్ కాలేజ్ లో ఉదయం10:30 గంటలకు సందర్శన, అనంతరం తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామం లోని ఆలయ కమిటీ నిర్వాహకుల మేరకు కల్కిదొన గోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు మధ్యాహ్నం 2:00 గంటలకు హాజరుకానున్నారు.కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభిలాషులందరు పాల్గొనగలరని మనవి.

# కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి అంగీకరించిన యాజమాన్యం.

## గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు వెల్లడి.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి (గుర్తింపు సంఘం) అద్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి అండ్ ఎండి స్థాయి 38 వ సమావేశానికి సి అండ్ ఎండి బలరాం నాయక్ మరియు అధికారుల తో పాటు గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులతో సమావేశం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో కార్మికుల అలవెన్సుల ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని అడుగగా, దీని పై ఇన్కమ్ టాక్స్ ఇవ్వడం వలన కంపెనీకి సంవత్సరానికి 91 కోట్లు ఖర్చు అవుతుందని యాజమాన్యం పేర్కొన్నప్పటికిని, దీనిపై యాజమాన్యం చెల్లించేందుకు అంగీకరించిందని వారు తెలిపారు. అదేవిధంగా సొంత ఇంటి పథకం అమలు పరచుటకు అంగీకరించారని , దీనిపై విధివిధానాలు రూపొందించడానికి కమిటీలో నిర్ణయించుతామని యాజమాన్యం పేర్కొందని వారు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు హైదరాబాద్లో కార్పొరేట్ హాస్పిటల్ పెట్టడానికి అంగీకరించారని , రిటైర్ అయిన కార్మికులకు మందులు హైదరాబాదులో ఉన్నవారికి సింగరేణి భవన్లో ఇచ్చుటకు అంగీకరించారని , రిటైర్ అయిన కార్మికులు కంపెనీ హాస్పిటల్ లో అడ్మిట్ అయితే నలబై శాతం హెల్త్ కార్డు లో కట్టింగ్ చేయరని వారు పేర్కొన్నారు. సింగరేణి లో అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో కార్మికులకు లాకర్స్, కబోర్డ్స్, ఆఫీస్ లలో ఫర్నిచర్స్ ఇచ్చుటకు అంగీకరించారని వారు తెలిపారు. సింగరేణి లో సెక్యూరిటీ, హాస్పిటల్స్ సిబ్బంది, ఎలక్ట్రిషన్, ఫిట్టర్స్ అన్ని రకాల మజ్దూర్ల డిసిగ్నేషన్స్ ను మార్చుటకు అంగీకరించారని వారు తెలిపారు. బదిలీ వర్కర్ బదులు జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా ఇస్తారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి లో డిస్మిస్ ఐన కార్మికులకు ఐదు సంవత్సరాలలో ఏదైనా ఒక సంవత్సరంలో వంద మస్టర్లు ఉంటే వారికి ఒక అవకాశం కల్పించుటకు అంగీకరించారని, లోక్ అదాలత్ తీర్పు ప్రకారం ఇచ్చుటకు అంగీకరించారని వారు తెలిపారు. సింగరేణి లో జేఎంఒ, జేటిఓ, జేఏఓ లకు ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాలు ఉన్నవారికి ఈవన్ గ్రేడ్ కు ఎలిజిబులిటీ ఇచ్చుటకు అంగీకరించారని వారు తెలిపారు. సింగరేణి లో మారుపేర్లపై పనిచేసిన కార్మికుల పిల్లలకు మరియు డేట్ అఫ్ బర్త్ మార్పు కొరకు సర్టిఫికెట్స్ పెట్టిన వారికి మరియు విజిలెన్స్ కేసులు యాజమాన్యం మరియు గుర్తింపు సంఘంతో కమిటీ వేసి పరిష్కరించుటకు అంగీకరించారని వారు తెలిపారు. సింగరేణి లో పదకొండు రకాల అలవెన్సులను పెంచుటకు అంగీకరించారని వారు తెలిపారు. సింగరేణి లో డిస్మిస్ ఐన జేఎంఈటి లందరిని వెంటనే తీసుకుంటారని వారు తెలిపారు. సింగరేణి లో ఈపీ ఆపరేటర్లకు మిషనరీ గ్రేడ్ ప్రకారం డి నుండి సి కి, సి నుండి బి గ్రేడ్ ఇచ్చుటకు అంగీకరించారని వారు తెలిపారు. సింగరేణి లో సొంత ఇల్లు కట్టుకున్న వారికి క్వాటర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇచ్చుటకు అంగీకరించారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో మైనింగ్ స్టాప్ తో పాటు ట్రేడ్స్ మెన్స్ లకు కూడా మెడికల్ అన్ ఫిట్ ఐన వారికి సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారని వారు తెలిపారు. నవంబర్ 28 న గత డైరెక్టర్ పా సమావేశంలో అంగీకరించిన ఎన్ మైనస్ వన్ తో పాటు అన్ని అంశాలకు చైర్మన్ గారు అప్రూవల్ ఇచ్చారని , వీటిని త్వరలో అమలు చేస్తారని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సింగరేణి అధికారులతో పాటు గుర్తింపు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే సారయ్య, కే వీరభద్రయ్య, వై వి రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, అక్బర్ ఆలీ, వై రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో భర్తను హత్యచేయించిన భార్య

## కేసును చేదించిన వనపర్తి పోలీసులు

## మీడియా సమావేశంలో డిఎస్పీ. వెంకటేశ్వర్ రావు

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో భర్తను దారుణంగా హత్య చేయించింది.వనపర్తి జిల్లా పానగల్ మండల కేంద్రంలో ఈ నెల 1న తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో హత్యకు గురైన రహమతుల్లా (44) హత్య కేసులో నిందితులు రహమతుల్లా భార్య పర్వీన్ బేగం, ఆమె ప్రియుడు పానగల్ మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర ,హత్యకు సహకరించిన ప్యాట కురుమూర్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హత్యకు సంబంధించిన వివరాలు వనపర్తి డిఎస్పీ.వెంకటేశ్వర్ రావు వెల్లడించారు.12 సం: రాల క్రితం కర్నూల్ పట్టణానికి చెందిన ఎండి రహమతుల్లకు పర్వీన్ బేగంతో వివాహం జరిగింది.వారికి ఒక అబ్బాయి, ఇద్దరు ఆడ పిల్లలు సంతానం కలరు. వారికి పెండ్లి అయిన తరువాత రెండేళ్లు కర్నూల్ పట్టణంలో ఉన్నారు.వారిద్దరి మధ్య సంసారం విషయంలో గొడవలు వచ్చాయి.పదేళ్ళ క్రితం భార్య భర్తలు పిల్లలతో కలిసి ఆమె తల్లి గ్రామమైన పానగల్ కు వచ్చి సంతబజార్ కు దగ్గరలో కిరాయి ఇంటిలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.పర్వీన్ భర్త పెయింటింగ్, మటన్ కటింగ్ పని చేస్తుండగా...ఆమె సంతబజార్ నందు ఒక టైలర్ షాప్ లో టైలరింగ్నేర్చుకుంటుంది.టైలరింగ్ షాప్ పక్కన వుండే కిరాణం షాపు నడుపుచున్న (%ూా%-1) కుమ్మరి రాఘవేంద్రతో పరిచయమైంది.వారిద్దరి మధ్య అక్రమ సంబందం ఏర్పడటంతో పర్వీన్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాఘవేంద్రను ఇంటికి పిలిచేది..అదే క్రమంలో ఒక నెల తరువాత పర్వీన్,ప్రియుడు రాఘవేంద్ర ఇంటిలో ఉండగా ఆమె భర్త రహమతుల్లా వారిని చూసి పట్టుకొని వారిద్దరిని కొట్టాడు.అట్టి విషయంలో ఆమె భర్త రహమతుల్ల పానగల్ గ్రామంలో పీర్ల చావిడి నందు ఇరువురి కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి వారిని మందలించాడు.వారి అక్రమ సంబంధం మనసులో పెట్టుకొని ఆమె భర్త రహమతుల్లా తరుచూ ఆమెను చిత్రహింసలు పెడుతుండేవాడు.రాఘవేంద్రతో కూడా గొడవ పెట్టుకొనేవాడు.ఆమె భర్త బ్రతికున్నంత కాలం వారికీ ఇబ్బందులు తప్పవని




భావించి,ఎలాగైనా సరే రహమతుల్లాను చంపమని లేదా ఆమెను ఎక్కడికైనా తీసుకెళ్ళమని రాఘవేంద్రతో చెప్పేది.అక్రమ సంబందానికి భర్త అడ్డు తొలగించే%శీ%దుకు ప్రియుడు రాఘవేంద్ర తనకు పరిచయమున్న కురుమూర్తితో అట్టి విషయం చెప్పాడు.దానికి కురుమూర్తి రాఘవేంద్రకు ఇవ్వవలసిన డబ్బులు మాఫీ చేస్తానని చెప్పటంతో కురుమూర్తి కూడా అందుకు ఒప్పుకున్నాడు.అందుకు ఆమె కూడా భర్త హత్యకు అంగీకరించింది.వారు అనుకున్న పథకం మార్చి1తెల్లవారుజామున 4:00 గంటల సమయంలో రాఘవేంద్ర, కురుమూర్తిని రహమతుల్ల ఇంటికి పంపించాడు.రహమతుల్లాతో గొర్రెను కోసేది ఉందని చెప్పి తన వెంట తీసుకొని పానగల్ గ్రామ శివారులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర ఉన్న కేల్ఐ కాలువ దగ్గరకు తీసుకెళ్లాడు.అప్పటికే రాఘవేంద్ర తన బైకుపై అక్కడికి వచ్చి వారికీ కనిపించకుండా దాక్కున్నాడు.వెనకాల నుంచి వచ్చి రాఘవేంద్ర, రహమతుల్లా చేతిలో ఉన్న కత్తిని లాగి విసిరేశాడు.అనంతరం కిందపడేసి రహమతుల్లా అరుస్తుండగా రాఘవేంద్ర తన చేతులతో అతని నోరును మూశాడు. తన చేతులతో అతన్ని గొంతు నులిమి చంపివేశాడు.దాంతో ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని రహమతుల్లా శవాన్ని, వెంట తెచ్చుకున్న కత్తిని పక్కనే ఉన్న కాల్వలో పడేశారు.అక్కడి నుంచి రాఘవేంద్ర కురుమూర్తిలు కలిసి మోటార్ సైకిల్ పై వెళ్లిపోయారు.మృతుడి బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు హత్య కేసును చెందించారు.అనంతరం భర్తను హత్య చేయించిన భార్య పర్వీన్ బేగం, ప్రియుడు రాఘవేంద్ర, సహకరించిన కురుమూర్తిలను అరెస్ట్ చేసి రిమా%శీ%డ్ కు తరలించినట్లు డిఎస్పీ వెల్లడించారు. మీడియా సమావేశంలో వనపర్తి సిఐ. కృష్ణ, పానగల్ ఎస్ఐ.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మార్చి 31 చివరి నాటికి 25 శాతం రాయితీ తో ఎల్.ఆర్.ఎస్ చేయించుకోండి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఎల్. ఆర్.ఎస్ లేని వారు మార్చి 31 తర్వాత ఇల్లు కట్టుకోవాలనుకుంటే ఎలాంటి రాయితీ లేకుండా ప్రస్తుత మార్కెట్ వాల్యూ కు 14 శాతం పెనాల్టీతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందిఎల్.ఆర్.ఎస్ ఉంటేనే ప్లాటుకు రక్షణ ఉంటుందని,కచ్చా లేఅవుట్లలో ప్లాట్ ల క్రమబద్ధీకరణకుప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ సదవకాశాన్నికొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.మార్చి 31 నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు . శుక్రవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఎల్.ఆర్.ఎస్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి వీసీ లో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొన్న వారు తప్పనిసరిగా ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసి క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి 25% రాయితీ కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ఆగస్టు 26, 2020 తర్వాత జరిగినటువంటి సెల్ డీడ్స్, గిఫ్ట్ సెటిల్మెంట్స్, పార్టిషన్ డాక్యుమెంట్స్ లలో ప్లాట్ ఓనర్స్ ఉంటే ఇది వారికి చివరి అవకాశం అని చెప్పారు. ఈ అవకాశం మార్చి 31 తారీకు వరకే ఉందని , ఆ తర్వాత మళ్లీ ఈ డిస్కౌంట్ ఉండదని చెప్పారు. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోకపోతే తర్వాత అమ్మడము, కొనడం వంటివి చేయడానికి వీలుండదని చెప్పారు. జిల్లాలో 48 వేల మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 160 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులందరు పేమెంట్లు చేసి ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునే విధంగా నోటీసులు పంపించాలని, కాల్స్ ద్వారా కూడా సమాచారాన్ని తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. వార్డ్ ఆఫీసర్ల ద్వారా దరఖాస్తుదారులందరికీ ఫోన్లు చేసి సమాచారం



అందించాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, ఎల్టిపీలకు, రైటర్ లు, బిల్డర్లు, ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.ఎల్.ఆర్. ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమిం చుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలను కునేవారు తమ ఇంటి వద్దనే (lrs.telangana.gov.in) వెబ్సైటు లో సిటిజెన్ లాగిన్ లో తమ మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయి పేమెంట్ చేయవచ్చు అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయానికి, లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి కూడా ఎల్ఆర్ఎస్ పేమెంట్లు చేయవచ్చని చెప్పారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ

## మౌలిక సదుపాయాల కల్పన కోసం 4,66,94,238 కోట్ల రూపాయలను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

**అగ్నిధారా న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ చేకూరినట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ సభ్యులు మేఘారెడ్డి గారు పేర్కొన్నారు గత పదేళ్ల పాలనలో %దీ=ూా% ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ధనాన్ని వృధా చేసిందే తప్ప నిరుపేదలకు కేటాయించిన ఇండ్ల నాణ్యతలో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారులిబినిరుపేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో, విద్యుద్దీకరణ, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి నివేదించిన అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి వనపర్తి నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన 909 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 4,66,94,283కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఖిల్లా ఘణపురం మండలంలోని గార్లబండ తండా కు చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకులిబికర్నే తండా షాపూర్ కు చెందిన 5 డబల్ బెడ్ రూమ్ లకు కోతులకుంట తండాకు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు,మామిడిమాడ గ్రామానికి చెందిన 40 డబల్ బెడ్ రూములకు,ముందరితండాకు చెందిన 15 డబుల్ బెడ్ రూమ్ లకులిబిసల్కేలాపురం గ్రామానికి చెందిన 50 డబుల్ బెడ్ రూమ్ లకు,తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు,పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 100 డబుల్ బెడ్ రూమ్ లకులిబి పెబ్బేరు కు చెందిన 24 డబల్ బెడ్ రూమ్



లకు పెద్దమందడి మండలం బుగ్గ పల్లి తండా కు చెందిన 17 డబల్ బెడ్ రూమ్ లకులిబివనపర్తి పీర్లగుట్టకు చెందిన 144 డబల్ బెడ్ రూమ్ లకులిబిపీర్లగుట్టకు చెందిన 150 డబుల్ బెడ్ రూమ్ లకువనపర్తి రాజపేటకు చెందిన 96 డబల్ బెడ్ రూమ్ లకు,వనపర్తి మండలం చిట్యాల కు చెందిన 294 డబులు బెడ్ రూమ్ లకునిధులుమంజూరయ్యాయని ఇందుకు సంబంధించిన పనులను వెంటనే చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారుఅడిగిన వెంటనే స్పందిస్తూ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్,భూపతి రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఈదమయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెల్దండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ యేన్నం భూపతి రెడ్డి మృతుని నివాసానికి చేరుకొని మృత దేహానికి నివాళు లు అర్పిస్తూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ 10,000 వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పెరుమళ్ళ లచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది.స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,స్థానిక మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించిన మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ తమ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, బాలరాజ్, రాములు, పాండు యాదవ్, రవికుమార్, దశరథ, సరూప, చంద్రయ్య, ఆంజనేయులు, నరసింహ ,శీను, ఇంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల పరిశీలన

## ఏఆర్ డీసీపీ భాస్కర్.



**అగ్నిధారన్యూస్,( రామగుండం):** మంచి ర్యాల పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలు ప్రభు త్వ జూనియర్ కాలేజ్ లు, ఇతర పరీక్షా కేం ద్రాలను సందర్శించిన మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., . ఈ సంద ర్భంగా బందోబస్తు నిర్వహి స్తున్న అది ,కారు లకు సిబ్బందికి పటి ష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు మరియు ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మరియు ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మంచిర్యాల జోన్ పరధిలో ఉన్న కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఉన్నారు.

# తాహశీల్దార్ కార్యాలయానికి నిధులు కేటాయింపు

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**అగ్నిధార న్యూస్ రేవల్లి వనపర్తి జిల్లా :**రేవల్లి మండల తాసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం 32 లక్షల రూపాయలను మంజూరు చేసింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అభ్యర్థన మేరకు స్పందించి రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ క్రమంలో శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ ను జారీ చేశారనిఅడిగిన వెంటనే తాసిల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామగుండం కమిషనరేట్ కొత్త బాసుగా అంబర్ కిషోర్ ఝూ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** తెలంగాణాలో పలువురు ఐపీఎస్ లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ గా ఉన్న శ్రీనివాస్ ను సిఐడికి బదిలీ చేయగా అయన స్థానంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ను రామగుండంకు బదిలీ చేసినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. 2009 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝూ మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా 2012లో వరంగల్ ఓ ఎస్ అదనపు ఎస్పీగా పని చేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ ఏర్పాటు అనంతరం భద్రాది కొత్తగూడెం తోలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ డిసిపి గా అదే సంవత్సరంలో కేంద్ర సర్వీసులోనూ విధులు నిర్వహించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో మహిళా దినోత్సవ వేడుకలు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్కాన్ సింగ్ ఠాకూర్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకుర్ హాజరై మాట్లాడుతూ.. మహిళా సాధికారత గురించి వివరిస్తూ ప్రతి స్త్రీ శక్తివంతురాలై తగిన సమయంలో శక్తిని ఉపయోగిస్తూ ప్రతి రంగంలో విజయాన్ని సాధించాలని, మనిషి జననం నుండి మరణం వరకు ప్రతి అంశంలోనూ స్త్రీ శక్తిదాగిఉందనిఉపదేశించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జై కిషన్ ఓజా మాట్లాడుతూ... స్త్రీ యొక్క రూపాలను వివరిస్తూ ప్రతి ఒక స్త్రీ అబలా కాదు సబల అని నిరూపించుకోవాలని కోరడం జరిగింది . తథానంతరం ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు మనాలి ఠాకూర్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త డాక్టర్ జి శారద సభ్యులు సవిత, శ్రీదేవి , డాక్టర్ కిరణ్మయి, సమత, అరుణ , డాక్టర్ స్రవంతి,ఉష జలజ, శ్రీలత మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబానికి చేయూత



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఇటీవల జూలపల్లి లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బొడ్డుపల్లి రాయమల్లు కుటుంబానికి జూలపల్లి యువత 36,000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ డిస్టిక్ %వఇ% ప్రెసిడెంట్ జెమిని గౌడ్ మండల యూత్ అధ్యక్షులు రెబెల్ రాజ్ కుమార్ ,గడ్డం మధునయ్య, సందీప్ గౌడ్, ఆకుల శశి, సందవేనా నాగరాజు, గడ్డం రాజమహేందర్, మారుతీ గౌడ్, నిఖిల్, మారుతీ పాల్గొన్నారు

# ఆరెంద పాఠశాలలో ముందస్తు మహిళ దినోత్సవం



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలం ఆరెంద జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో గురువారం మహిళా దినోత్సవాన్ని గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యం లో ముందస్తుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాలలో రాణించాలని సామాజికంగా వృత్తి పరంగా సవాళ్లను అదికమించాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరూ విద్యారంగంలో అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయురాళ్ళను అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, ఆశ వర్కలను పంచాయితీ సెక్రటరీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో గీయశోద్దీన్ సి ఆర్ పి మల్లన్న పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతి కోసం ,ఉత్తమ విలువలకోసం మొదటి రోజు ఆచార్య డిగ్రీ కళాశాలలో ట్రైన్ థ మైండ్ ఫర్ బ్రెట్ ఫ్యూచర్ ప్రోగ్రాం ను నిర్వహించారు.

**అగ్నిధార న్యూస్( సంగారెడ్డి జిల్లా):** జహీరాబాద్ నియోజకవర్గ ము ,స్థానిక జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల లో జయ విజ్ఞాన భారతి సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి,రచయిత డా.పెద్దగొల్ల నారాయణ జహీరాబాద్ పట్టణంలో ని అన్ని డిగ్రీ కళాశాల లో విద్యార్థుల ఉన్నతి కోసం ,ఉత్తమ విలువలకోసం మొదటి రోజు ఆచార్య డిగ్రీ కళాశాలలో ట్రైన్ థ మైండ్ ఫర్ బ్రెట్ ఫ్యూచర్ ప్రోగ్రాం ను నిర్వహించారు. కళాశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు వ్యాస రచన ,ఉపన్యాస, చిత్ర లేఖన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మొదటి బహుమతి గోల్డ్ మెడల్, ద్వితీయ ,తృతీయ బహుమతులుగా సిల్వర్ మెడల్ లను ప్రదానం చేశారు. విద్యార్తులనుద్దేశించి ముఖ్య అతిధిగా పాల్గొన్న జహీరాబాద్ మండల విద్యాధికారి బస్వరాజ్ మాట్లాడుతూ చదువు తో పాటు ఉన్నత విలువల తో విద్యార్థులు బాగా చదువు కొని జీవితం లో ఎదగాలని, కేవలం చిన్న చిన్న ఉద్యోగం తో సరి పెట్టుకోకుంటా గ్రూప్స ,మరియు సివిల్స్ లాంటి ఉన్నత మైన ఉద్యోగాలు సాధించాలని కొనియాడారు. వశిష్ఠ డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమ శిక్షణ తో విద్యార్థులు ఏదైనా సాధించ వచ్చు అని,అదే విద్యార్థులు డిగ్రీ కె పరిమితం కాకుండా వి భిన్న కోర్స్ లు చేసి ఉన్నత ఉపాధి,ఉద్యోగులుగా స్థిరపడలని తెలియజేసారు. జయ విజ్ఞాన భారతి చైర్మన్ డా.పెద్దగొల్ల నారాయణ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం లో చదువు కుంటున్న విద్యార్థులు బాగా చదివి సివిల్స్ లో మంచి ర్యాంకు లు సాధించాలని, విద్యార్థులు తప్పకుండా కమ్యూనికేషన్ స్కిల్స్ ,మనేజ్మెంట్ స్కిల్స్, చక్కని చేతి రాతను, కంప్యూటర్ కోర్సు లను నేర్చుకోవాలని చూచించారు. సీనియర్ జర్నలిస్ట్ షకీల్ మాట్లాడుతూ చదువే అన్నింటికీ మూలం అని, చదువు బాగా చదువుకుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చుఅని తెలియ జేసారు. ముఖ్య అతిధులకు శాలువా ,మెమోంటో తో సన్మానం చేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల విద్యాధికారి బస్వరాజ్,ఆచార్య కళాశాల ప్రిన్సిపాల్ డా.హరికుమార్,వశిష్ఠ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఉప్పరి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ షకీల్, డా.పెద్దగొల్ల నారాయణ, సంస్థ డైరెక్టర్ లు డోరే బాలకృష్ణ, మొహమ్మద్ ఫహీమ్, నితీష్ రెడ్డి,మిథున్ నాయక్,మొహమ్మద్ ఖయూమ్, విశాల్,ఆచార్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు నందకుమార్ గౌడ్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 5 వ రోజుకు చేరిన ఋగ్వేద స్వాహాకార యజ్ఞం



## ఆమ్నాయవర్ధిని మిత్రబృందం వారిచే నిర్వహణ

## చివరి రోజైన 9వ తేదీ ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 3 నుండి 9 వ తేది వరకు సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని శ్రీ ఆమ్నాయవర్ధిని సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. 7వ తేదీ శుక్రవారం ఉదయం 8:30 గంటల నుండి ఒంటిగంట వరకు గురు వందనము, నిత్య పూజ, గాయత్రీ జప సహిత ఋగ్వేద పారాయణము సాయంత్రం ఐదు గంటలకు సుహాసినులచే స్తోత్ర పారాయణం, ప్రదోష పూజ, వేదమూర్తులైన బ్రహ్మశ్రీ అప్పాల శ్యామ్ ప్రణీత్ శర్మచే ఆధ్యాత్మిక ప్రవచనము అనంతరం తీర్థ ప్రసాద వితరణము జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తజనులు బ్రహ్మశ్రీ ఒజ్జల గణేష్ అవధాని కోరారు.

# బీజేపీ విజయాన్ని జీర్ణచుకోలేకే కాంగ్రెస్ విమర్శలు

**జగిత్యాల/పెగడపెల్లి :** పార్లమెంట్ ఎన్నికలు మొదలుకొని ఇప్పటివరకు దేశవ్యాప్తంగా జరిగిన ప్రతి ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగిస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ఇక అధికారం కల్ల అని తట్టుకోలేక బిజెపి పార్టీపై నాయకులపై కాంగ్రెస్ మంత్రులు నాయకులు చౌకబారు విమర్శలు చేస్తూన్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శిం చారు. శుక్రవారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు లోపాయికారి ఒప్పంద కుదుర్చుకున్నాయని బిఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందందాన్ని కుదుర్చుకున్నాయని కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న ఆరోపణలు చూసి తెలంగాణా ప్రజలు అసహ్యంచుకొని బీజేపీ పట్టం కట్టారని అన్నారు. బిజెపి కాంగ్రెస్ భావ సారూప్యత కలిగిన పార్టీలు కావని అలాంటప్పుడు ఎలా జతకట్టుతాయని బిఆర్ఎస్ ,కాంగ్రెస్ భావ సారూప్యత కలిగిన పార్టీలు కాబట్టి గతంలో పొత్తుపెట్టుకొని గెలిచి రాష్ట్రములో కేంద్రంలో అధికారం పంచుకున్నాయని గుర్తు చేశారు. బిఎస్పీ నుంచి పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ చివరి క్షణం వరకు కాంగ్రెస్ నుండి పోటీ చేయాలని ఆశించి బంగపడ్డారని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా డబ్బులు తరలిస్తుండగా దొరికి పోయినా విషయం తెలంగాణా మేధావులు మరచిపోలేదన్నారు. తెలంగాణా లో అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలం అయినందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతాడని ముందే తెలుసుకొని ముఖ్యమంత్రి ప్రచార సభలో నరేందర్ రెడ్డి ఓడిపోయినా కాంగ్రెస్ పార్టీకి జరిగే నష్టం ఏమిలేదని అభద్రతభావం వ్యక్తం చేసి పరోక్షంగా హరికృష్ణకు మద్దతు తెలుపగానే మరుసటి రోజునే బిఆర్ఎస్ పార్టీ ప్రసన్న హరికృష్ణ బీసీ బిడ్డ కాబట్టి బిఆర్ఎస్ మద్దతు తనకే అని ప్రకటించడం బిఆర్ఎస్ ,కాంగ్రెస్ ఒక్క తాను ముక్కలేనని మేధావులు అర్థం చేసుకొని ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కరానికి బిజెపికి మద్దతుగా ఓటేసి గెలిపించారని అన్నారు. గత ప్రభుత్వంలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ లో చేరితే ఇప్పుడు బిఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నప్పుడు ఎవరు ఎవరికీ లోపాయికారిగా వ్యవహారించారో తెలుసుకోవాలన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది కార్మికులు గతకొన్ని రోజులుగా కనిపించకుండ పోతే మంత్రి కొండా సురేఖకి భావోద్వేగం కలుగలేదు కానీ తన ఇంటి కుక్క చనిపోతే భావొద్వేగానికి గురై అంత్యక్రియలు జరిపిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి కుక్కకు ఉన్న విలువ మనుషులకు లేదని ఎద్దేవాచేశారు. తెలంగాణాలో ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీకి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారని అనడానికి ఇది నిదర్శనం అని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గంగుల కొమురెల్లి, సాయిల్ల తిరుపతి బీజేవైఎం నాయకులు ఓరుపుల అంజి, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు రాలేదని పంచాయితీ ట్రాక్టర్ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో తన బిల్లులు రాలేదని గ్రామ పంచాయితీ ట్రాక్టర్ను మాజీ సర్పంచ్ తన ఇంటికి తీసుకుపోయాడు. తాను సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు ట్రాక్టర్ను ఫైనాన్స్కి తెచ్చానని, పంచాయితీ కార్యదర్శి కిస్తీలు కట్టక పోవడంతో తన సిబిల్ స్కోర్ పోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్పై స్థానిక పోలీసులకు కార్యదర్శి పిర్యాదు చేసాడు.

## మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి

**తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్**

**జగిత్యాల :** ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## మండుటెండల్లో కూడా చెరువులు మత్తడి దూకిన ఘనత కేసీఆర్ ది

**కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిగా ఎండిపోయిన చెరువులు**



**జగిత్యాల :** కెసిఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెందిందనిజిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత -సురేష్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం వంజేరపల్లె గ్రామంలోని పూర్తిగా ఎండిపోయిన ఉప్పు కుంట చెరువు ను నాయకులు, రైతులతో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత కేసీఆర్ కి చెందిందని అన్నారు. చెరువు పూర్తిగా ఎండిపోవడం వల్ల దాదాపు 200 ఎకరాల పొలాలు పొట్ట దశల్లోనే ఎండిపోతున్నాయని, వెంటనే పొలాలకు నీరు అందించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పంట పొలాలకు నీరు అందించిన రైతన్నల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశువులు తాగడానికి కూడా కనీసం నీళ్లు లేవని గొర్ల కాపర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రావు ,నాయకులు కమలాకర్ రావు,రవి,రాజు,తిరుపతి,మహేష్ గంగారెడ్డి, శంకర్, సురేష్,హరీష్ యాదవ్ సంఘ అధ్యక్షుడు ధర్మయ్య, రైతులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎల్ శ్రావణి నియామకం

**హైదరాబాద్ :** బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎల్ శ్రావణి నియమితులయ్యారు ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల విద్య ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు పట్ల హర్షం వ్యక్తం చేశారు.. నిన్న మంత్రివర్గ సమావేశంలో బీసీల విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ పెంచుతున్న రిజర్వేషన్లను అమలు జరిగే వరకూ కట్టుదిద్దమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెంపుదల వరకు ఓకే. ఇక జనాభా లెక్కల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు సరైన స్టాండ్ తీసుకోలేదు. పకడ్బందీ చర్యలు తీసుకోలేదు. లోప బూయిష్టమైన విధానాలు అవనందించింది. 1. కొశ్చనీర్ 77 పాయింట్లు చేశారు. 4 పాయింట్లతో సరిపోతుంది. 2. మొత్తం ప్రభుత్వం యంత్రంగాన్ని వినియోగించుకోలేదు. కేవలం నామాత్రంగా ఔట్సోర్సింగ్ వాళ్లను వినియోగించారు. వీరు శ్రద్ధ తీసుకోలేదు. 3 రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్ల కోట్లకు 10 లక్షల వరకు యున్నట్లు వివిధ ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తుంది. ఓటర్ లిస్టు, ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4. కోట్ల 10 లక్షలు తేలింది. గ్రోత్ రేటు ప్రకారం 4 కోట్లకు పైగా యుంది. కానీ మొన్న సర్వేలో 3 కోట్ల 55 లక్షల మంది తేలింది ఏ ఒక్క చూసిన 4 కోట్లపై రాష్ట్ర జనాభా ఉన్నది. ఇది సరికాదు. ఈ సర్వేలో కేవలం 15 లక్షల మండి కలిశాయి. రీ సర్వే విదాను తప్పు. 4. 0 సర్వేలో పొరపాటు జరగకుండా పగడ్బందీగా జరపాలని కోరాము. కానీ చేయలేదు. గతంలో కులగణనలో మిగిలిపోయిన వారు ఈనెల 16 నుంచి 28 వరకు ఆన్ లైన్ టోల్ ఫ్రీ తో నమోదు చేసుకోవాలని కోరారు. చేశారు కానీ 15 లక్షల మంది మాత్రమే రెస్పాన్స్ అయ్యారు. దీని వలన లక్ష్యం నెరవేరదు. రి సర్వే శాస్త్రీయంగా నిర్వహించాలి. కానీ చేయాలి. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ ఉద్యోగాలను ఉపయోగించుకోలేదు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, జనార్ధన్, సుధాకర్, నందగోపాల్ రామకృష్ణ, శ్రీకాంత్ గౌడ్, జయంతి, అనంతయ్య ప్రణీత, సునీత, పృథ్వి రాజేందర్ హరీష్ రాజ్ కుమార్ వేణు తదితరులు పాల్గొన్నారు

## రూ.16 కోట్ల విలువైన..
## 4 లగ్జరీ ఫ్లాట్‌లను అమ్మేసిన ప్రియాంక చోప్రా!

బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనస్ ముంబైలోని అంధేరి వెస్ట్‌లో ఉన్న తన నాలుగు లగ్జరీ ఫ్లాట్‌లను రూ. 16.17 కోట్లకు అమ్మేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక ప్రియాంక అమ్మిన అపార్ట్‌మెంట్‌లు లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉండగా.. ఇందులో మూడు ఫ్లాట్‌లు 18వ అంతస్తులో, ఒకటి 19వ అంతస్తులో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రియంకా చోప్రా మార్చి 03న ఈ ప్లాట్‌లను అమ్మినట్లు ఆర్కిటెక్చురల్ డైజెస్ట్ ఇండియా అనే సంస్థ వెల్లడించింది. ముంబైలోని సంపన్నుల కుటుంబం అయిన సచ్‌దేవ కుటుంబ సభ్యులు ఈ ఫ్లాట్‌లను కోనుగోలుచేసినట్లు తెలుస్తుంది. 18వ అంతస్తులో ఉన్న మొదటి మూడు ఫ్లాట్‌లను వరుసగా.. రూ. 3.45 కోట్లు, రూ. 2.85 కోట్లు, రూ. 3.52 కోట్లకు అమ్మిన ప్రియాంక 19వ అంతస్తులో ఫ్లాట్‌ని రూ.6.35 కోట్లకు అమ్మింది. ఇక ఈ నాలుగు ప్లాట్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మొత్తం రూ. 83 లక్షలు చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన ప్రియాంక అనంతరం హాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యింది. అయితే హాలీవుడ్ సింగర్ అయిన్ నిక్ జోనస్‌ని 2018లో వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోనే సెటిల్ అయ్యింది ప్రియాంక. అయితే తాను అమెరికాలో ఉన్న కూడా ఇండియాలో తన బిజినెస్‌ను అప్పుడప్పుడు చూసుకోవడానికి వస్తూ ఉంటుంది. 2023లో కూడా ప్రియాంక అంధేరిలో ఉన్న తన రెండు పెంట్ హౌజ్‌లతో పాటు ఒక కమర్షియల్ ప్రాపర్టీని రూ. 13 కోట్లకు అమ్మివేసింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఈ భామ తెలుగు చిత్రంలో నటిస్తుంది. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఒడిషాలో జరుపుకుంటుంది.



## 'జాక్' ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం 'జాక్ – కొంచెం క్రాక్'. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. 'పాబ్లో నెరుడా' అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలి రచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అట్రాక్షన్‌గా నిలిచింది. బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా కుదిరింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడిగా ఈ చిత్రంలో వైష్ణవి చైతన్య నటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ మీద బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



## స్టేజ్ మీద హీరోయిన్ అసహనం

ఈ నెలలో రిలీజవుతున్న క్రేజీ చిత్రాల్లో 'దిల్ రుబా' ఒకటి. 'క' లాంటి సూపర్ హిట్ తర్వాత కిరణ్ నటించిన చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. మార్చి 14న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఈ రోజే ట్రైలర్ లాంచ్ చేసింది చిత్ర బృందం. దానికి మంచి స్పందనే వస్తోంది. 'అర్జున్ రెడ్డి'ని పోలిన క్యారెక్టరైజేషన్‌తో కిరణ్ ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ కూడా మెప్పించింది. ఐతే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో రుక్సర్ స్టేజ్ మీద మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఈవెంట్లో కొందరు తనను అభ్యంతరకర రీతిలో ఫొటోలు తీయడం ఆమెకు నచ్చలేదు. ఈ విషయం మీద కొంచెం అసహనంతోనే మాట్లాడింది రుక్సర్. తాను అన్ కంఫర్టబుల్‌గా ఉన్నానని చెప్పినా వినకుండా కొందరు ఫొటోలు తీసినట్లు రుక్సర్ వెల్లడించింది. స్టేజ్ మీద టీంతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చినా సరే.. కొందరు మాత్రం అభ్యంతరకర యాంగిల్స్‌లో ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. ఇది గమనించి తాను వారించానని.. చాలా మంచిగానే వాళ్లకు ఫొటోలు తీయొద్దని చెప్పానని.. అయినా ఆగకుండా ఫొటోలు తీశానని రుక్సర్ తెలిపింది. 'దిల్ రుబా'లో ప్రేమ గురించి ఎంతో బాగా చెప్పిన సినిమా అని.. తాను కూడా అందరితో ప్రేమగానే మాట్లాడతానని.. అయినా సరే వద్దని వారించినా వినకుండా ఫొటోలు తీయడం ఏంటని రుక్సర్ ఆవేదన వ్యక్తం చేసింది.




### రెడ్ డ్రెస్‌లో శృతిహాసన్..
## ఈ బ్యూటీ అందాలకు ఫిదా అవ్వాల్సిందే!

అందాల ముద్దుగుమ్మ, స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ. తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.





## రంగస్థలం జంట రిపీట్ ?

బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్సి 16 షూటింగ్ శరవేగంగా జరుగుతుండటంతో సుకుమార్ తో ప్లాన్ చేసుకున్న ఆర్సి 17 పనులు వేగవంతం చేశారు. ప్రస్తుతం క్యాస్టింగ్ మీద దృష్టి పెట్టిన టీమ్ హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలనే దానిమీద మల్లగుల్లాలు పడుతోందని సమాచారం. ఒక ఆప్షన్ గా సమంత పేరుని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ ముగ్గురి కాంబోలో రంగస్థలం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో మళ్ళీ చెప్పనక్కర్లేదు. చిట్టిబాబు, రామలక్ష్మి కెమిస్ట్రీని క్లాసు మాస్ తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేశారు. ఆ మాటకొస్తే ఈ జంటను మరిపించే మేజిక్ మరో దర్శకుడు చరణ్ కు ఇవ్వలేదు. అందుకే సామ్ అయితే ఎలా ఉంటుందనే కోణంలో సుకుమార్ సీరియస్ గా ఆలోచిస్తున్నారట. కాకపోతే సినిమాలు చేయడం తగ్గించేసిన సమంత బ్రాండ్ ప్యాన్ ఇండియా స్థాయిలో ఏ మేరకు ఉపయోగపడుతుందనేది విశ్లేషించుకోవాలి. పుష్పలో ఐటెం సాంగ్, సిటాడెల్ వెబ్ సిరీస్ ద్వారా పాపులారిటీ విషయంలో సామ్ ముందంజలోనే ఉంది కానీ ప్రస్తుతం కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒకవేళ నిజంగా సుకుమార్ అడిగితే మాత్రం నో అనకపోవచ్చు. ప్రస్తుతానికీ వార్త చక్కర్లయితే కొడుతోంది కాబట్టి సుకుమార్ మనసులో ఎవరున్నారో ఆయనగా చెబితే తప్ప ఇప్పట్లో బయటికి రాదు. మరో ఆప్షన్ గా రష్మిక మందన్నని చూస్తున్నారట కానీ ఎంతమేరకు నిజమవుతుందో చెప్పలేం. ఇప్పటికైతే సుకుమార్ తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com